# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల/నారాయణపేట


## గడీల పాలన పారద్రోలి.. ప్రజా పాలన తీసుకొచ్చాం...

**-6 గ్యారెంటీల పథకాలను అమలు చేస్తాం...-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**వెల్దండ, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**గడీలకు కంచెలు వేసుకొని నియంతృత్వ పాలన కొనసాగించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పారద్రోలి ప్రజా పాలనను తీసుకొచ్చామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ప్రజల నుంచి గ్యారెంటీ ధరఖాస్తులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రజల వద్దకే వెళ్లి 6 గ్యారెంటీలపై ధరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు చెప్పేందుకు ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డంగా ఉండేవని, నేడు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలనలోని 6 గ్యారెంటీలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. అదే విధంగా కొట్ర గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో అధికారులు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. 6 గ్యారెంటీలపై మొదటి రోజు 1128 ధరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఆర్డీఓ శ్రీనునాయక్, డీఎల్పీఓ ఫంధరినాథ్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, ఎర్ర శ్రీను, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భారతమ్మ, నాయకులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్, ఎర్ర శ్రీను, పుల్లయ్య, సమీర్ అహ్మెద్ షేక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 28 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే డా. పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లే ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఈ రోజు నుంచి వచ్చే నెల6 వరకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో 5 గ్యారంటీల లబ్ధికోసం ప్రజలు దరఖాస్తులు ఇవ్వచ్చని, ఒకవేళ అందుబాటులో లేని వారు ఈవారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అధికారులకు దరఖాస్తులు అందజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ గందెఅనసూయ, కమిషనర్ సునిత, జడ్పీ సీఈఓ శైలజ, వార్డు కౌన్సిలర్ సరిత, ఏడోవార్డు కౌన్సిలర్ సలీం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

## రైతు, లబ్ధిదారులకు నిరాశ మిగిలింది...

**-అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**వంగూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు, లబ్దిదారులకు, ప్రజలకు నిరాశ మిగిలిందని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. గురువారం వంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని, రైతులకు రైతుబంధు పథకం క్రింద అందించే డబ్బులు అందించకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలతో పాటు 450 హామీలను నేరవేర్చాలని, ఎంపీ ఎన్నికల వరకు ప్రజలను మభ్య పెట్టి కోడ్ కూసిందని రైతు, ప్రజలను ఆగం చేస్తారని ఆయన అన్నారు. తెలంగాణ ఖ్యాతిని కాంగ్రెస్ పార్టీ బజారుకీడ్చారని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని మోడీ దగ్గర మోకరిల్లారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాని మోడీకి ఎన్నో నివేధికలను అందించారని, వాటిని అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడవద్దని, ప్రజల తీర్పును శిరసావహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. 25రోజుల కాంగ్రెస్‌పాలనలో బీఆర్ఎస్ నాయకులు నరకం చూశారని, బీఆర్ఎస్ నాయకులు ఓపిక, సహనంతో మెలుగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ మండలఅధ్యక్షులు గణేష్‌రావు, ఎంపీటీసీ జీవన్, నాయకులు ఆనంద్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, రాజు, అంజి, సూర్యనాయక్, శ్రీశైలం, మురళి, మల్లేష్, రవి తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## బండలాగుడు పోటీలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**మల్దకల్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** శ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎవ్వరైనా కానీ బండలాగుడు పోటీలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని విలేకరుల సమావేశంలో ఏఎస్పీ రవి తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఎవ్వరైనా కానీ బండలాగుడు పోటీలు నిర్వహిస్తే, నిర్వాహకులపైన, ఎద్దుల యజమానులు పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తు ఎద్దులను కూడా షీజ్ చేస్తామని అన్నారు. నిర్వాహకులకు బండలాగుడు పోటీలు నిర్వహించుకోవడానికి ఎలాంటి అనుమతులు కూడా ఇవ్వలేదని అన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో భక్తులకు విఘాతం కలగకుండా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్, మల్దకల్ ఎస్సై కళ్యాణ్‌రావు పాల్గొన్నారు.



## అర్హులైన వారికి ఆరు గ్యారంటీ పథకాలు అమలు..

**ప్రారంభించిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గద్వాల ప్రతినిధి, డిసెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల అమలు కోసం ప్రజల వద్దకే వచ్చి ప్రజా పరిపాలన అందిస్తుందని జిల్లా జడ్పీ ఛైర్మన్ సరిత అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లాలో గద్వాల మండలంలోని బీరెల్లి, లత్తిపురం, జమ్మిచెడ్, వెంకంపేట గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఇప్పటికే రెండు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 5 పథకాల కోసం ఒకే దరఖాస్తులను ప్రభుత్వం ఖరారు చేసిందని అందులోనే వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. అధికారులే తమ దరఖాస్తులను రాసుకుంటారని ఎవరికి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరికి పథకాలను అందే విధంగా ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల పథకం దరఖాస్తు ఫారాన్ని లబ్దిదారులకు అందజేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాలైన మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ ఈరోజు – మిగతా4లో..



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత

## కొత్తకోటలోని ఆధార్ సెంటర్ల దగ్గర గందరగోళం..

**కరోనా వైరస్ సోకకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవడంలో అవగాహన కలిగి ఉండాలి.**

**కొత్తకోట, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కొత్తకోట మండల ప్రజలేకాక మదనాపురం, ఆత్మకూర్, దేవరకద్ర, అడ్డాకుల మండలాలలోని గ్రామాల ప్రజలు ప్రభుత్వం హామీలు ఇచ్చిన 6 గ్యారంటీలలో భాగంగా కొత్త రేషన్ కార్డులలో తన బిడ్డలను చేర్పించేందుకు, చంటి బిడ్డలకు, కొత్త ఆధార్ అప్డేట్లు, ఆధార్ లో చేర్పులు మార్పులకు సంబంధించి మందల సంఖ్యలో తరలివస్తున్నారు. నేటికీ మదనాపురం మండలంలో శాశ్వత ఆధార్ సెంటర్ లేకపోవడంతో ఆ మండలంలోని గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. అలాగే మిగతా మండలాలలో ఆధార్‌సెంటర్ ఉన్నసకాలంలో నిర్వాహకులు స్పందించకపోవడం, ఒకవేళ ఆధార్ సెంటర్లు తెరిచిన ఆయాసెంటర్ దగ్గర రద్దీ ఎక్కువగా ఉండటంతో మండల కేంద్రంలో ఉన్న ఆధార్ సెంటర్ దగ్గర తెల్లవారుజాము నుండే బారులు తీసి పడికాపులు కాస్తున్నారు. రోజుకు 30నుంచి 40 మందికి ఆధార్ కార్డులో చేర్పుల మార్పులు చేసేందుకే సమయం సరిపోతున్నందున రోజుకు 30 నుంచి 40 టోకెన్లు జారీ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆధార్ కార్డులలో ఉన్న సమస్యలపై వందలాదిగా వచ్చిన జనానికి ఒకే రోజు సేవలు అందించేందుకు ఆధార్ సెంట్రల్ నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. వీరిని నియంత్రించేందుకు స్థానిక పోలీసుల సహాయంతో సేవలం దిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా మండలాల్లో ప్రజలకు అక్కడే ఆధార్ సేవలు అందించేందుకు శాశ్వత ఆధార్ సెంటర్‌లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ఆధార్ సెంటర్ దగ్గర భారీగా చేరిన జనం

## ప్రజాపాలనకు స్పందన బాగుంది..!

**నిర్వహణకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు భేష్**

**జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్‌రెడ్డి కితాబు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీల పథకాలకు సంబంధించి స్వీకరిస్తున్న దరఖాస్తులకు ప్రజల స్పందన బాగుందని జడ్చర్ల ఎమ్మెల్యే జె. అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలం మాచారంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాపాలన సందర్భంగా ప్రజల వద్దనుండి దరఖాస్తులు స్వీకరించేందుకు జిల్లా యంత్రాంగం చేసిన సౌకర్యాలు చాలా బాగున్నాయని ఆయన ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. గ్రామసభలలో జిల్లా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారని అన్నారు. ఎన్నికలకు ముందు తాము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ప్రజల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమైన గ్యారంటీలను అమలు చేసేందుకు ఈనెల 28 నుండి జనవరి 6 వరకు అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రజాపాలన నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా నిర్వహిస్తున్న గ్రామసభలకు గ్రామంలో ఉన్నవారితో పాటు, పనుల నిమిత్తం గ్రామం వెలుపల ఉన్నవారు సైతం గ్రామానికి వచ్చి ఆయా పథకాల కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కిందబీమా పెంపు గ్యారంటీలను అమలు చేసిందని, ఇప్పుడు తక్కిన వాటిని అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 63 శాతం మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని ఆయన తెలిపారు. తక్కిన గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, సుమారు 50 బృందాలు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులను స్వీకరిస్తున్నాయని, ఈనెల 28 నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఒకవేళ ఎవరైనా గ్రామసభ నిర్వహించిన రోజు అందుబాటులో లేని పక్షంలో జనవరి 6 వరకు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ ప్రాంతాలలో మున్సిపల్ వార్డు అధికారులకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ప్రజలు ఆయా పథకాల కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తు చేసుకునేందుకు సరిపడే విధంగా దరఖాస్తులు ఉన్నాయని, దరఖాస్తులు నింపడంలో అంగన్‌వాడి కార్యకర్తలు ప్రజలకు సహకారం అందించాలని కోరారు. ఒక్కో గ్యారంటీకి ఒక్కో కౌంటర్‌తో పాటు ఇతర సమస్యలపై దరఖాస్తు స్వీకరించేందుకు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తులను జాగ్రత్తగా నింపి సమర్పించాలని కోరారు. సర్పంచ్ రవిందర్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ జడ్పీ సీఈఓ జ్యోతి, జడ్చర్ల మండల విద్యాశాఖ అధికారి మంజుల తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వారి ప్రదర్శనలతో ప్రజలకు ప్రజాపాలనపై అవగాహన కల్పించారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి



దరఖాస్తుపై చర్చిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్



దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన ప్రజలు

## ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు...

**- శిర్సనగండ్ల ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు**

**- ఊరూరా ప్రారంభమైన ధరఖాస్తుల స్వీకరణ**

**- చారకొండలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 సంక్షేమ పథకాలు పకడ్బందిగా అమలు చేసేందుకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 6 గ్యారెంటీల పథకాల అమలుకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉమ్మడి వంగూరు మండలంలోని శిర్సనగండ్ల దేవాలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంశీకృష్ణ, అనురాధ దంపతులను ఆలయ సిబ్బంది, చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం చారకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధరఖాస్తుల స్వీకరణ కేంద్రానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులు అందిస్తున్న ధరఖాస్తులను అధికారులతో కలిసి తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రజలతో ధరఖాస్తులు స్వీకరించి అన్నింటిని అమలు చేసి ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు కంకణబద్దులై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 6 గ్యారెంటీల్లో ఇందిరమ్మఇండ్లు, పెన్షన్లు, గ్యాస్ సిలిండర్లు, కౌలు రైతు, రైతులకు రైతుబంధు, పెన్షన్లు అందించేం దుకు ప్రవేశ పెట్టిన పథకాల అమలును ప్రజల్లోకి పూర్తి స్థాయిలో తీసుకెళ్లాలని, ధరఖాస్తుల స్వీకరణలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా వంగూరు మండల కేంద్రంలో సర్పంచ్ లావణ్య అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభకు మండల జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ధరఖాస్తులను స్వీకరించారు. అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలకు సీనియర్ అడ్వకేట్ రాజేందర్ పాల్గొని అధికారులతో కలిసి ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణమై, ఎంపీడీఓ విజయభాస్కర్, డీటీ వెంకటరమణ, ఎంఈఓ శంకర్‌నాయక్, పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



ధరఖాస్తులను స్వీకరిస్తున్న జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి

## ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలి..!

**పామిరెడ్డి పల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరించిన ఎమ్మెల్యే**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్28, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో నిరుపేదలందరికి లబ్ది చేకూరే విధంగా అధికారులు దరఖాస్తులు స్వీకరణ చేపట్టాలని ఎవరు కూడా ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో నిరుపేదలు ప్రభుత్వ పథకాల అమలుకు నోచుకోలేదని కేవలం పైరవీలు, కమిషన్ల ముసుగులో నిరుపేదలను పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణలో ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని ఇందిరమ్మ పాలనలో ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందాలనే మోచనతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. నేటి నుండి జనవరి 06, 2024 వ తేది వరకు నిర్వహించే ఈ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సర్పంచ్ సిద్దయ్య, ఎంపీపీ రఘు ప్రసాద్, ప్రత్యేక అధికారి రఘునాథ రెడ్డి, ఎంపిటిసి ఇందిరమ్మ, డిఆర్‌డివో నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వికలాంగుడే వద్దకే వెళ్లి దరఖాస్తు స్వీకరించిన ఎమ్మెల్యే...**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తన దరఖాస్తు ఇచ్చేందుకు ఇబ్బంది పడుతున్న మైబూ అనే వికలాంగుడిని గమనించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేరుగా వికలాంగుడి దగ్గరకు వెళ్లి దరఖాస్తును స్వీకరించారు. తనకు మూడు చక్రాల వాహనంతో పాటు ఉండేందుకు ఇంటిని మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యేను వికలాంగుడు మైబూ కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మూడు చక్రాల వాహనంతో పాటు ఇంటిని సైతం మంజూరు చేస్తారని హామి ఇచ్చారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

## పార్టీలకతీతంగా ప్రతి లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయి..

**- ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు గతంలోనే అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..**

**- ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్28 ప్రభాతవార్త:**ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఆరు గ్యారెంటీలు అందిస్తామని శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేఈ వరకు ప్రజా పాలన కార్యక్రమం ప్రతి గ్రామ పంచాయతీ, ప్రతి మున్సిపాలిటిల్లో నిర్వహిస్తుండగా మొదటి రోజైన గురువారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 21వ వార్డు న్యూ టీచర్స్ కాలనీ, నాగర్‌కర్నూల్ మండలంలోని తూడుకుర్తి, శ్రీపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కేబినెట్ సమావేశం నిర్వహించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ క్రింద ఉన్న రూ.5 లక్షల పరిమితిని రూ.10లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మిగిలిన హామీలను నేరవేర్చడానికి నేటి నుంచి జనవరి 6వరకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అభయహస్తం గ్యారెంటీల ధరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్యారెంటీలు పొందడానికి లబ్దిదారులు ఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, ఏ నాయకుడి దగ్గర పైరవీలు చేయాల్సిన అవసరం లేదని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి కౌంటర్లు తెరిచి ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు లేని వారు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఒక తెల్ల కాగితంపై రాసి కొత్త తెల్ల రేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి లబ్ధి చేకూరే విధంగా అమలు చేస్తామన్నారు. పార్టీల తారతమ్య బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి ధరఖాస్తులు స్వీకరించబడుతాయని, ఏ ఒక్కరు అధైర్య చెందవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో పథకాలను పేద ప్రజల అభ్యున్నతికై అమలు చేసిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు. మహిలక్ష్మి పథకం క్రింద మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం క్రింద సంవత్సరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12వేలు, ఇండ్లు లేని వారికి ఇంటి నిర్మాణానికి ఆర్ధిక సహాయం, అమరవీరులు, ఉద్యమకారులకు 250 చ॥గజముల ఇంటి స్థలం, గృహ జ్యోతి పథకం క్రింద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం క్రింద 57 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల ఫించన్లు పొందే సౌకర్యం వంటి అభయహస్తం గ్యారెంటీలను ఒకే ధరఖాస్తు ద్వారా చేసుకోవచ్చునని సూచించారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలను అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమాలు ప్రారంభం కాగానే స్థానిక ఆర్డీఓ రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యదయ్య, ఎంపీడీఓ కోటేశ్వర్‌లు ఆయా గ్రామ సభల్లో ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ప్రతిగ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 10 కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలందరికి ధరఖాస్తు ఫారంలను ఉచితంగా అందజేశారు. ఇతరత్ర సమస్యల ధరఖాస్తుల కొరకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ యాదయ్య, 21వ వార్డు కౌన్సిలర్ గీతారాణి హరివరన్‌రెడ్డి, తూడుకుర్తి సర్పంచ్ నిర్మలమ్మ, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, శ్రీపురం సర్పంచ్ నిరంజన్, వార్డు సభ్యులు గంధం ప్రసాద్, ప్రజా ప్రతినిధులు అధికారులు ఉన్నారు.



లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్సీ



6 గ్యారెంటీలకు ధరఖాస్తు చేసుకొని రషీదును చూపిస్తున్న మహిళ

## కష్టకాలంలో ఉన్న వారిని కళ్ళల్లో పెట్టి చూసుకుంటాం:ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎన్ని కష్టాల్లో ఉన్న పార్టీని వీడకుండా పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ కళ్ళల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆయన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పెద్దలకు ముఖ్య నాయకులకు కార్యకర్తలకు యువకులకు మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే కల్ప వృక్షం లాంటిదని ప్రజలకు వరాలు ఇవ్వడమే తప్ప ఇబ్బందులకు ఏనాడు గురి చేయలేదని కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న ప్రతి కార్యకర్త ఒక యుద్ద సైనికులతో సమానమని ఆయన పేర్కొన్నారు.నిరుపేదలకు అండగా నిలిచేందుకే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలను అర్హులైన లబ్దిదారుల కోసం నేటి నుంచి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు.అర్హులైన నిరుపేదలందరూ ఈ ఆరు గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్,పట్టణ కౌన్సిలర్లు బ్రహ్మం,చీర్ల సత్యం సాగర్,విభూది నారాయణ,మధు సుజాత,వెంకటేష్ లక్ష్మీ రవియాదవ్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,మాజీ కౌన్సిలర్ జిజె శ్రీనివాసులు,ఎస్ కే షఫీ,వెంకటేశ్వర్ రెడ్డి,నాయకులు, రాంరెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,కోట్ల రవి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు యూనివర్సిటీలో క్యాలెండర్ ఆవిష్కరణ..



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త :** పాలమూరు విశ్వవిద్యాలయ 2024 అకాడమిక్ క్యాలెండర్‌ను పియు వైస్ ఛాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారు కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వైస్ ఛాన్స్‌లర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తున్న ప్రతి ఒక్క ప్రొఫెసర్‌కు అధ్యాపకుడికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్లేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డా. మధుసూదన్‌రెడ్డి విసి ఓఎస్డీ, ప్రొ॥ పిండి పవన్‌కుమార్, ఈసి నంబర్ ఎన్. కిశోర్, పిజి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. చంద్రకిరణ్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి. సుజాత, బషీర్ అహ్మద్, కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ఎం. వెంకటేశ్వరరావు, దేవిదాస్, జంగం విశ్వనాథం, పిడిపై శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వైభవంగా అంజనేయస్వామి పంచామృతాభిషేకం..

### సాంప్రదాయరీతిలో స్వామివారి పల్లకిసేవ



**దేవరకద్ర,డిసెంబరు 28 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న దేవరకద్ర మండలంలోని చిన్నరాజమూర్ శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో గురువారం పంచామృతాభిషేకం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అవభృతస్నానం తదితర పూజా కార్యక్రమాలను నిర్వ హించారు.దైవనామాన్ని స్మరిస్తూ ఈ పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే స్వామి వారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పురోహితుల వేద మంత్రాల మద్య పల్లకిసేవ ముందుకు కదిలింది.ఈ సందర్భంగా స్వామి వారి మూల విరాట్‌ను వివిధ రకరకాల పూలతో పాటు వివిధ ఆభరణాలతో సార్వాంగ సుందరంగా అలంకరించారు.స్వామి వారి ఉత్సవవిగ్రహాన్ని కూడ అలంకరించారు.దీంతో బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానంలో నిర్వహించే విశేష పూజా కార్యక్రమాలు ముగిసాయి. అయినప్పటికి జాతర మాత్రం నెలరోజుల పాటు కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ సునిల్‌కుమార్‌చారి,వ్యవస్థాపక వంశీయులు గోపాలచారి, భీమాచారి,రాఘవేంద్రాచారి,హనుమేశచారి, పరిమళాచారి,మేనేజర్ ప్రసాద్,గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల కృషితో ఉన్నత శిఖరాలకు సంస్కార భారతీయ సభ్యుడు గోనెల రాధాకృష్ణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త :** పట్టుదల కృషి కార్యాచరణతో చదువుకుంటే ఉన్నత శిఖరాన్ని అధిరోహించవచ్చని సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ పేర్కొ న్నారు. రంగారెడ్డి గూడెంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి ర్యాంక్‌కోసం వంద సూత్రాల పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకు కోసం 100 సూత్రాల పుస్తకం పుస్తకాన్ని సంస్కార భారతీయ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహూకరించారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సంప్రదాయాలు సంస్కారంతో పాటు కళారంగ విద్యార్థిలో చిత్రకళ ప్రతిభ నిరూపించుకున్న విద్యార్థినిని ప్రశంసా పత్రం అందజేశారు. ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయుల బృందం పుష్పలత,లక్ష్మి,శ్రీధర్,శంకర్రావు, శంకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలనకు ప్రజాపాలన తొలి అడుగు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి టౌన్,డిసెంబర్ 28,ప్రభాతవార్త:** నిస్సహాయులైన అర్హులు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్నా ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభించిందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రం లోని 14 వార్డు బ్రహ్మంగారి ఆలయంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా మాట్లాడుతూ అభయాస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలని ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు.వనపర్తి జిల్లా లోని 255 గ్రామపంచాయతీలలో,ఐదు మున్సిపాలిటీలు 79 వార్డులలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పని దినాలలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో 6 గ్యారెంటీలతో పాటు ఆహార భద్రతా కార్డు/రేషన్ కార్డుకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి,డి ఆర్ బి ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ విజయసింహారెడ్డి,విద్యుత్ శాఖ డి నరేంద్ర కుమార్,కౌన్సిలర్లు బ్రహ్మంచారి,చీర్ల చందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాటం వల్లనే పేదలకు సంక్షేమ పథకాలు..



**వీపనగండ్ల,డిసెంబర్ 27,ప్రభాతవార్త :** సిపిఐ త్యాగాలు కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే దేశంలో పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఎం.డి ఫయాజ్ అన్నారు.వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో బుధవారం రాత్రి 7:30 గంటలకు సీపీఐ 99వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు.గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండాలు ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.1925,డిసెంబర్ 26న ఆవిర్భవించిన పార్టీ కాళ్లయిన ఆరని పసి వయసులోనే స్వాతంత్ర పోరాటం కదన రంగంలో దూకిందన్నారు. తెలంగాణ విముక్తి పోరాటంలోనూ,తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాలు నడిపిందన్నారు.99 ఏళ్లగా విప్లవ స్ఫూర్తితో పేద ప్రజల కోసం అంకిత భావంతో పోరాడుతోందన్నారు.ప్రపంచంలో శ్రమ దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందని,ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుందన్నారు.సిపిఐ మద్దతుతోనే నియంతృత్వ బిఆర్ఎస్ ను గద్దె దించి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరు గ్యారెంటీలు ప్రకటించిందన్నారు.వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు.కాంగ్రెస్కు మద్దతు,ఇచ్చిన ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తే పోరాటాలు కొనసాగుతాయన్నారు.సిపిఐ లో చేరాలని ప్రజలను కోరారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్,వంక గోపాల్,కాటం బాలస్వామి,సిపిఐ మండల కార్యదర్శి డంగు కురుయ్య,పెంటయ్య,కురువ హనుమంతు,చెన్నమ్మ,చల్మా రెడ్డి,కాశన్న,సహదేవ్, కొల్లాపూర్,కోడేరు నాయకులు పాల్గొన్నారు. ముందుగా కళాకారులు డప్పులు తప్పెట్ల దరువుకు అనుగుణంగా కదం తొక్కుతూ గ్రామంలో వహించిన ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది.అనంతరం గ్రామంలో సభ నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు:ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి

### - కౌకుంట్లలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**దేవరకద్ర,డిసెంబరు 28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని దేవరకద్ర ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి అన్నారు.కౌకుంట్లలో గురువారం కా ంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు.కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ అభివృద్ధి కోసమే ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైసింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్‌రెడ్డి,సర్పంచ్ స్వప్నకిషన్‌రావు నాయకులు అంజనేయులు, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్రలో..** దేవరకద్రలో గురువారం కా ంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఇందిరాగాంధీ కట్ట వద్ద పార్టీ జుండాను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అంజిల్‌రెడ్డి,కొండ అంజన్‌కుమార్‌రెడ్డి,నర్వశ్రీనివాస్‌రెడ్డి, చందూగౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫారూక్‌అలి,రఘువీర వర్మ, రవి,వాకిటి శ్రీనివాసులు,నరసింహ్మ,సలీం తదితరులు పాల్గొన్నారు.



కౌకుంట్లలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదుసూదన్‌రెడ్డి



దేవరకద్రలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

**ఇస్రంపల్లిలో..** కౌకుంట్లమండలం ఇస్రంపల్లిలో గురువారం కా ంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి అవిష్కరించారు.పార్టీ మండల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూడుకుర్తి అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్సీ కూచకుళ్ల

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా ఎంపిడిఓ కోటేశ్వర్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు వేదికపై సమావేశంలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాలక్ష్మి,రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల్లో లబ్ది చేకూరేందుకు పేద ప్రజలు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరడం సబబేనని, బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. గ్రామంలో నెలకొన్న ధరణి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 33/11 కేవీ విద్యుత్ తీగలను ఇండ్లప నుంచి తొలగించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, సర్పంచ్ నిర్మలమ్మ, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అలివేలు, వెంకటయ్య, జీ.వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## శాసనసభ ఎన్నికల్లో ఖర్చుల వివరాలను నిర్ధారణ చేసుకోవాలి: జిల్లా ఆడిట్ అధికారి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** 2023 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు శుక్రవారం ఉదయం 10.30 సమయం వరకు ఎన్నికల సందర్భంగా వారు చేసిన ఖర్చుల వివరాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో అకౌంట్స్ తుది నిర్ధారణ చేసుకోవాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి, జిల్లా అడిట్ అధికారి శ్రీనివాస్‌బాబు గురువారం తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు 6 సంవత్సరాల వరకు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడుతారని, అందువల్ల జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నికల పోటీలో నిలబడిన అన్ని పార్టీ అభ్యర్థులు, స్వతంత్ర్య అభ్యర్థులు తప్పనిసరిగా వారి వారి ఖర్చుల వివరాలను సమర్పించాల్సిందిగా ఆయన కోరారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు బేరా రామ్ చౌదరి, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను తుది నిర్ధారణ చేసి ఎన్నికల సంఘానికి సమర్పిస్తారని ఆయన తెలిపారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన నివేదిత విద్యార్థులు



**కొత్తకోట,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** విజేత షాటోఖాన్ స్పోర్ట్ కరాటే అసోసియేషన్, వనపర్తి జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రశేఖర్ మెమోరియల్ తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ 20 లో కొత్తకోట నివేదిత కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు వి.కె.సాత్విక్ 4వ తరగతి గోల్డ్ మెడల్,హఫీజా 3వ తరగతి గోల్డ్ మెడల్ లాస్య 4వ తరగతి గోల్డ్ మెడల్,నంద కిషోర్ 4వ తరగతి సిల్వర్ మెడల్ సాధించారు.ఇంతటి చక్కటి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య ఏట బాలకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ వీణ మరియు ఉపాధ్యాయు బృందం అభినందించారు.అలాగే నిరంతరం విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇస్తూ శారీరక మానసిక దృఢత్వం పెంపొందించడంలో తనవంతు కృషి చేస్తున్న కరాటే క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీకి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనకు భారీ స్పందన..!!

### - పలు వార్డుల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు..
### - మరో వారం రోజులు కొనసాగనున్న ప్రజాపాలన..

**భూత్పూర్,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కోసం గురువారం నుంచి నిర్వహిస్తున్న ప్రజాపాలనకు ప్రజలకు భారీ స్పందన లభిస్తోంది.ప్రజా పాలన మరో వారం రోజుల పాటు కొనసాగనుంది.తొలి రోజు తొలి గంటవరకు అధికారులు ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితేర్పడింది. తదుపరి గంట నుంచి ప్రజలు ఒక్కొక్కరిగా వస్తూ గుంపులు,గుంపులుగా ప్రజాపాలన కార్యక్రమం గ్రామసభలకు తరలివచ్చారు.ఆయా వార్డుల్లో నిర్వహించిన గ్రామసభలకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లతో పాటు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గొవార్డు హరిజనవాడలో నిర్వహించిన గ్రామసభలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,వార్డు కౌన్సిలర్ నాగమ్మతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,కాంగ్రెస్ ఓబీసీ సెల్ భూత్పూర్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాస్,వంశీ,బీఆర్ఎస్ నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్,గడ్డం యాదయ్య,సత్తూర్ సురేష్ గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,బజార్ పరుశురాం,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,వి.శ్రీశైలం,గడ్డం ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.తొమ్మిదోవార్డు బీసీకాలనీలో నిర్వహించిన గ్రామసభలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్,బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మొహ్మద్ సాధిక్ పాల్గొనగా, మండలంలోని ఎల్కిచర్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.



గ్రామసభలో వినతులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్,పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్



# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు తరలివచ్చింది..!

**బాలానగర్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ప్రజాపాలన గాడిలో పడిందని, ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకు వచ్చిందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు బాలానగర్ మండలం పెద్దరేవల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాన్ని రాష్ట్ర కమర్షియల్ టాక్స్, సెక్రటరీ ఫైనాన్స్ కమిషనర్ టి.కె శ్రీదేవి, జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావు, తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటి తహసిల్దార్ కేశినేని దేవేందర్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన ప్రజల కోసం ప్రభుత్వం గ్రామాలకు తరలివచ్చిందని, అధికారులను, ప్రజా ప్రతినిధులను గ్రామాలకు పంపించి వారి సమస్యలు తీర్చేందుకు ఆరు గ్యారంటీ పథకాలతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు పెద్దరేవల్లి గ్రామానికి వచ్చామని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రజల ముందుకు వచ్చామని, ప్రజలు ఎవరు భయపడకుండా అందరు అర్హులకు లబ్ది చేకూరే విధంగా పథకాలు అందుతాయని తెలిపారు. గత పదేళ్లపాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇకపై వారికి నచ్చిన విధంగానే పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజలు రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ముందుకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. మంచి ప్రభుత్వం వచ్చిందని ప్రజలు చెప్పినట్లుగానే నడుచుకుంటుందని ఎమ్మెల్యే జనుంపల్లి భరోసా ఇచ్చారు.



ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**అర్హత ఉన్న పథకాలకు దరఖాస్తు చేసుకోండి**

రాష్ట్ర కమర్షియల్ టాక్స్, సెక్రెటరీ ఫైనాన్స్ కమిషనర్ టికె శ్రీదేవి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురువారం శ్రీకారం చుట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కేవలం అర్హత ఉన్న పథకాలకు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, ఒకవేళ అన్ని పథకాలకు కూడా అర్హత ఉంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవాని రాష్ట్ర కమర్షియల్ టాక్స్, సెక్రెటరీ ఫైనాన్స్ కమిషనర్ టికె శ్రీదేవి ప్రజలకు సూచించారు. ఉదాహరణకు ఇల్లు లేనివారు 200ల ఉచిత విద్యుత్ అంశానికి టిక్ మార్క్ పెట్టాల్సిన అవసరం లేదని, ఇల్లు లేకుండా విద్యుత్ రాదు కాబట్టి అలా ఏ పథకాలైతే అర్హత ఉంటుందో వాటికి మాత్రమే దరఖాస్తు చేసుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే పింఛన్ వస్తే మహాలక్ష్మి పథకానికి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. ఏ పథకానికి అర్హులు, ఏ పథకానికి అర్హులు కాదో గ్రామసభల్లో క్షుణ్ణంగా చర్చించి అర్హత గల పథకాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, అలా కాకుండా అన్ని పథకాలకు టిక్ మార్కు కొట్టడం వల్ల అధికారులు దానిని మళ్లీ తిరస్కరించే అవకాశాలు ఉంటాయని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన పథకాలపై ప్రజల సంపూర్ణమైనటువంటి అవగాహన కలిగి ఉండాలని అధికారులు మీడియా సోదరులు కూడా అవగాహన కల్పించాలని టికె శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ రవినాయక్ పెద్దరేవల్లి గ్రామానికి చేరుకొని ప్రజాపాలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. దరఖాస్తు ప్రక్రియ ఏ విధంగా కొనసాగుతుందని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బానిస సంకెళ్లు బద్దలు కొట్టడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం..!

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సం..

**పెబ్బేరు,డిసెంబర్ 28,ప్రభాతవార్త :** బ్రిటీష్ బానిస సంకెళ్లనే బద్దలు కొట్టడమే ధ్యేయంగా..దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే లక్ష్యంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పెబ్బేరులోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28న ముంబైలోని తేజ్ పాల్ సంస్కృత కళాశాల గోకుల్ దాస్ భవనంలో కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుందన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు గోపాలకృష్ణ గోఖలే,బాలగంగాధర్ తిలక్,దాదాభాయ్ నౌరోజీ,బిపిన్ చంద్రపాల్, మహాత్మా గాంధీ,జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్ర బోస్ వంటి ఎందరో నాయకులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించి.స్వాతంత్ర పోరాటాన్ని ముందుకు నడిపించారని గుర్తు చేశారు.క్విట్ ఇండియా.డూ ఆర్ డై...బ్రిటీష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించిన క్విట్ ఇండియా..డూ ఆర్ డై నినాదాలు స్వాతంత్ర్య కాంక్షను రెట్టింపు చేశాయని పేర్కొన్నారు.స్వాతంత్ర్య అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం పోషించిందని తెలిపారు.ఈ పార్టీ నుంచి ఎన్నికైన ప్రధానులు,కీలక నేతలు ఎంతో ముందుచూపుతో దేశాన్ని ఏకతాటి పైకి తీసుకొస్తూ సంస్థానాలను విలీనం చేశారన్నారన్నారు.బ్రిటీష్ పాలకుల దోపిడీతో చితికిపోయిన భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేయాలన్న సంకల్పంతో ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టులు,ఉద్యోగ కల్పనలకు ఊతమిచ్చే భారీ,మౌలిక పరిశ్రమల ఏర్పాటు,బతుక్కు భరోసా ఇచ్చే లైఫ్ ఇన్యూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా,వైద్యరంగం డెవలప్‌మెంట్ కోసం ఎయిమ్స్,సాంకేతిక విద్యకోసం ఐఐటీలు,వృత్తి విద్యల కోసం ఐఐఎం,అంతరిక్షంలో రాణించేందుకు భారత అంతరిక్ష సంస్థ ఇస్రో...ప్రజలకు అన్నం పెట్టుందు కోసం హరిత విప్లవం..ఇలా ఎన్నో రంగాలలో దేశాన్ని ముందుకు నడిపిన పార్టీ కాంగ్రెస్ పార్టీని చెప్పారు.ఎన్నో అంశాలను ఏకతాటి పై కి తీసుకొచ్చి భారతదేశాన్ని ప్రపంచ దేశాల సరసన నిలబెట్టింది కాంగ్రెస్ పాలకుల దార్శనిక ఆలోచనలేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,రంజిత్ కుమార్,షకీల్,సర్వేష్, నరసింహ గౌడ్,సాయి తేజ గౌడ్,శివ సాయి,గోనెల ఎల్లయ్య,మార్వాడీ రాములు తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరులో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షుడు వెంకట్రాములు.

# ప్రజలు తమ ఓటుతో కారును షెడ్డుకు పంపించారు!

● అభివృద్ధి చేస్తే ప్రజలు అర్జీలు ఎందుకు పెట్టుకుంటారు? ● ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తాం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ● పెబ్బేరులో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు

**పెబ్బేరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రజలు తమ ఓటుతో కారును షెడ్డుకు పంపించి నన్ను అసెంబ్లీకి పంపించారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం పెబ్బేరులో ప్రారంభించారు. ఎమ్మెల్యేగా తూడి మేఘారెడ్డి గెలుపొందిన తర్వాత మొదటి సారి పెబ్బేరుకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మాజీ మంత్రి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతే సబ్బండ వర్గాల ప్రజల నుంచి నాకు అర్జీలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. వందల ఎకరాల భూములు, కుటుంబ సభ్యులకు రూ.కోట్ల విలువ చేసే కార్లను మాజీ మంత్రి కొన్నారే తప్ప ప్రజలకు ఒరుగా బెట్టింది లేదని విమర్శించారు. పెబ్బేరు మున్సిపాలిటీకి ఆదయవనరు సంత స్థలమని, దాన్ని అక్రమించు కోకుండా కంచె నిర్మాణం చెప్పిస్తానాన్ని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చ్చిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అరుహులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. కొందరు వారి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారని, వాటిని ఎవ్వరు సమ్మొద్దని కోరారు.

ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృఢనిచ్చాయంతో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.



## ప్రజాపాలన దరఖాస్తుల్లో తప్పులు దొర్లదు

### అడిషనల్ కలెక్టర్, డిఆర్‌డిఎ పిడి సూచన



ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట, డిసెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజాపాలన దరఖాస్తులను పారదర్శకంగా తప్పులు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఎపిడి యాదయ్యలు ఆదేశించారు. గురువారం మండలంలోని చిన్నచింతకుంట, ఉంద్యాల, ఏదులాపూర్, చిన్నవడ్డెమాన్ గ్రామాలలో అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. చిన్నచింతకుంట, ఉంద్యాల దరఖాస్తు కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. ఆయా కౌంటర్ల వద్దకు వెళ్లి దరఖాస్తు పత్రాలలో తప్పులు లేకుండా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అభయహస్తం ప్రజా పాలనకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలను చేశారు. అప్పంపల్లి, ఎదులాపూర్ దరఖాస్తు కేంద్రాలను డిఆర్‌డిఎ పిడి యాదయ్య ఆదేశించారు. అభయహస్తం ప్రజా పాలనకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులపై అధికారులకు పలు సూచనలను చేశారు. అప్పంపల్లి ఎదులాపూర్ దరఖాస్తు కేంద్రాలను డిఆర్‌డిఎ పిడి యాదయ్య పరిశీలించారు. దరఖాస్తుదారుల నుంచి అభయహస్తం ప్రజాపాలన పత్రాలను తీసుకోవాలన్నారు. దరఖాస్తులలో రసీదును తప్పనిసరిగా దరఖాస్తుదారుడుకు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలో 1200 దరఖాస్తులు రావడం జరిగిందని మండల స్పెషల్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసిల్దార్‌కృష్ణయ్య, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. చిన్నచింతకుంటలో 532, ఉంద్యాల 386, ఏదులాపూర్ 103, చిన్నవడ్డెమాన్, 179 దరఖాస్తులు రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ దరఖాస్తు కేంద్రాల్లో ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రఘు, విద్యుత్ ఏఈ సురేష్, ఏపిఎం సుదర్శనచారి, ఎంపిఓ అనిల్, ఆర్‌ఐలు శశికిరణ్, తిరుపతయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**ఉప్పునుంతల, డిసెంబరు28 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల బిసి కాలనీ సమీపంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డితోపాటు బిసి సెల్ మండల నాయకుడు మడ్డి తిరుపతిగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, కొత్త అచ్యుతారెడ్డి, బిసి సెల్ గ్రామ కమిటి అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, మేకల రామచంద్రయ్య, సోషల్ మీడియా ఇంఛార్జి కృష్ణ, సిహెచ్‌శ్రీను, బొల్లెలక్ష్మయ్య, రతన్‌సింగ్, తదితరులున్నారు.

## ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిడిఓ

**లింగాల, డిసెంబరు28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ గీతాంజలి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ రవిశంకర్ అధ్యక్షతన ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజల నుంచి ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గీతాంజలి మాట్లాడుతూ గ్రామంలో మొదట రోజు 310 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. గురువారం నుండి మండలంలోని గ్రామాల్లో జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రావణ్‌కుమార్‌కు జాతీయ సాహితీ కళాసేవా ప్రతిభ అంబేద్కర్ అవార్డు

**లింగాల, డిసెంబరు28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అవుసలికుంట గ్రామానికి చెందిన గద్ద శ్రావణ్‌కుమార్ గురువారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇందిర, సినీనటుడు గౌతమ్‌రాజు, సినీనటుడు నిర్మాత పసునూరి శ్రీనివాసులు చేతుల మీదుగా జాతీయ సాహితీ కళాసేవా ప్రతిభా పురస్కారాలతో పాటు మెమెంటో అందుకున్నారు. ఇతను బిఎ, బీఈడీ, ఎంఎ తెలుగుపూర్తి చేసి గ్రామంలో ఉంటూ కొంతమంది విద్యార్థులకు ఫ్రీగా కోచింగ్ ఇస్తూ, గురుకుల పాఠశాలలో చేర్పించుటకు కృషి చేస్తున్నాడు. గద్ద శ్రావణ్‌కుమార్ సామాజిక సేవను గుర్తించిన హైదరాబాద్‌లో చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో సన్మానం, అంబేద్కర్ ప్రతిభా పురస్కారం అవార్డు అందజేశారని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇటిక్యాల, డిసెంబరు 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామంలో తోక హనుమంతు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు ఛైర్మన్ సోమనాద్రి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు 5 వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో సేవాదళం సభ్యులు యోహాన్, బీసన్న, బీచుపల్లి, మంద దేవన్న, బజారన్న కె. లక్ష్మన్న, కురువ బీసన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే దేశం పురోభివృద్ధి

● దేవరకద్ర ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు28 ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించిందని, ప్రపంచ దేశాలలో పోటీపడేలా నిలిచిందని దేవరకద్ర ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలనను ప్రజలు అంతమొందించి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వచ్చేనెల 6 వరకు గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రజలకు అవసరమైన పథకాలు అందిస్తామని తెలిపారు. పేదలందరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంక్షేమ పథకాలు అందుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, సీనియర్ నాయకులు ఎన్పీ వెంకటేష్, చంద్రకుమార్‌గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు అన్వర్‌పాషా, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అబ్దుల్ హక్, రాములు యాదవ్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం

● ఎంపిపి అరుణా నరసింహారెడ్డి

**ఉప్పునుంతల, డిసెంబరు28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి హామీలను తుచ తప్పకుండా అందజేస్తామని ఎంపిపి అరుణ నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజైన గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డి అధ్యక్షతన జరిగిన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 100 రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వచ్చేనెల ఆరోతేదీ వరకు అన్ని గ్రామాలలో అభయహస్తం గ్రామ సభలు జరుగుతాయని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలువారి వారి గ్రామాల్లో పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హయాంలో నల్లమల్ల ముద్దుబిడ్డ అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీ కృష్ణ సమక్షంలో ప్రతి కుటుంబానికి పథకాలు అందుతాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు సూచించారు. గ్రామసభలు మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌జీ, ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, తహసిల్దార్ తబితారాణి, మండల పంచాయతీ అధికారి నారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉప్పునుంతల, వెల్టూరు, తాడూరు గ్రామాలలో అభయహస్తం గ్రామసభలు నిర్వహించారు. అనంతరం అభయహస్తం కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఆయా గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన డబుల్ ఇంచార్జిలకు లబ్దిదారులు దరఖాస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు, తహసిల్దార్ తబితారాణి, మండలపంచాయతీ అధికారి నారాయణ, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ జీ, సర్పంచ్‌లు సరితానంతరెడ్డి, రెడ్డి రెడ్డి సుగుణమ్మ, ఎంపిటిసిలు రెడ్డి రెడ్డి రంగారెడ్డి, శ్యామలీలా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా, విద్యుత్ ఏఈ అమర్‌సింగ్, సబ్ ఇంజనీర్ సుప్రియ, ఐకెపి ఎపిఎం సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉప్పునుంతల, తాడూరు, వెల్టూరు, అభయహస్తం టేబుల్ ఇంఛార్జిలు, వైద్యాధికారి డా. బిక్కులాల్, అంగన్‌వాడి కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. నేడు శుక్రవారం మండలంలోని కంసాన్‌పల్లి తండా, జప్తి సదగోడు, తిర్మలాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం గ్రామ సభలు జరుగుతాయని ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభలకు ప్రజలు హాజరు కావాలని ఎంపిడిఓ లక్ష్మణ్‌రావు కోరారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి



అభయహస్తం దరఖాస్తులను స్వీకరిస్తున్న సర్పంచ్, అధికారులు

## దాసరిదొడ్డి గ్రామ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి



ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్, డిసెంబరు28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని స్థానిక దాసర్‌దొడ్డి గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపిడిఓ కార్యాలయ సెక్రెటరీ ఫిర్యాదు చేశారు. గ్రామంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని అదేవిధంగా ఏకపక్షంగా గతంలో ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగా సెక్రెటరీ పని చేశారని అదే విధంగా పింఛన్ల విషయంలో రేషన్ కార్డుల విషయంలో స్థానికంగా హౌజింగ్ యొక్క పన్నుల విషయాన్ని వసూలు చేసి పూర్తిగా ప్రజలకు తెలియకుండగా తమకు ఇష్టం వచ్చినట్లు వినియోగించుకున్నారని స్థానిక సర్పంచ్ మరణించడంతో పంచాయతీ సెక్రెటరీ ఆడింది ఆట పాడింది పాటగా గ్రామంలో చెలరేగిందని గ్రామంలో కనీస మంచినీటి వసతులు కూడా కల్పించకుండా ఏదైనా మాట్లాడితే పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో ఉన్న అంగన్‌వాడిలపై ఆయాలపై అదేవిధంగా తనకిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని అలాంటి పంచాయతీ సెక్రెటరీని వెంటనే తొలగించాలని స్థానిక గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, మడుగు రాఘవేంద్రప్ప, వెంకటేష్, చిన్న బాలరాజు, ఆంజనేయులు, శివరాములు, రాజు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్

**పెబ్బేరు, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గాంగ్వర్ ఆదేశించారు. పెబ్బేరు మండలంలోని పెంచికల పాడు, బూడిదపాడు గ్రామాలను సందర్శించిన అదనపు కలెక్టర్ అక్కడ ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ప్రజలకు తాగు నీరు, కుర్చీలు తదితర ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. అభయ హస్తం గ్యారంటీల ప్రింటెడ్ ప్రోఫార్మా లేకుంటే జిరాక్స్ ఫారాలను సైతం స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అన్లైన్‌లో సైతం ఫారాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని ప్రింట్ తీసుకోవచ్చు అన్నారు. జనవరి, 6వ తేదీ వరకు గడుపు ఉన్నందున అర్హులైన లబ్దిదారులు అందరూ దరఖాస్తు చేసుకునే విధంగా గ్రామంలో రోజు టామ్ టామ్ చేయించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. పెంచికల పాడు, బూడిత పాడు గ్రామాల్లో ప్రజాపాలన ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చినమొత్తం దరఖాస్తు వివరాలు స్ప్రెడ్ షీట్‌లో నింపి పంపాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లక్ష్మి, ఆర్.డబ్ల్యు ఎస్.ఈ మేఘా రెడ్డి, కౌన్సిలర్లు అశ్విని, ఎల్లస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, ఎద్దుల విజయ వర్దన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

## చిట్యాల సమీపంలో పేకాట స్థావరాలు!

### సమాచారం అందడంతో అక్కడికి వెళ్లిన మీడియాపై స్థానిక ఎంపిటిసి దాడి.. అంతుచూస్తామంటూ బెదిరింపు



విలేఖరులు రావడంతో వెళ్లిపోతున్న పేకాట రాయుళ్లు, పేకాట రాయుళ్ల స్థావరం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు28 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం చిట్యాల గ్రామ సమీపంలో భారీగా పేకాట, జూదం నడుస్తుందనే సమాచారంలో కొంతమంది పత్రిక విలేఖరులు అక్కడికి వెళ్లి ఫొటోలు విడియోలు తీయడానికి ప్రయత్నించారు. అంతులోనే చిట్యాల గ్రామానికి చెందిన ఎంపిటిసి, వారి ప్రధాన అనుచరుడు ఎర్సన్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి స్థానిక రిపోర్టర్‌పై దాడిచేసి బెదిరించారు. ఇంత పెద్ద ఎత్తున జూదం నడుస్తుందంటే స్థానిక పోలీసుల సహకారం ఉందని బహిరంగంగానే తెలుస్తుంది. ఏదేమైనా తెలంగాణ రాష్ట్రంలో నిషేధితమైన జూదాన్ని స్థానిక మక్తల్ పోలీసులు ప్రోత్సహిస్తున్నారనడానికి ఉదాహరణ చిట్యాల గ్రామంలో మీడియాపై దాడిచేసిన కూడా పోలీసులు స్పందిస్తారా లేదా అని స్థానిక పత్రికా విలేఖరులు అదేవిధంగా వివిధ గ్రామాలకు చెందిన ప్రజాస్వామిక వాదులు ప్రశ్నిస్తున్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు28 ప్రభాతవార్త:** గురువారం ప్రారంభమైన అభయహస్తం ప్రజాపాలన సభలకు అదనపు కలెక్టర్ హాజరయ్యారు. జిల్లా పరిధిలోని మద్దూరు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభకు హాజరయ్యారు. అలాగే మద్దూరు తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటి జడ్పీ సీఈఓ ప్రత్యేక అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కోస్గి మున్సిపాలిటీలోని 7,8 వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన సభకు హాజరై ప్రభుత్వం అందించే ఐదు పథకాల గురించి వివరించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. మరికల్ గ్రామ పంచాయతీలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే మరికల్ గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామ సభకు హాజరయ్యారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు అధికారులు పరిశీలించి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జడ్పీ సీఈఓ, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసిల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

## నెట్‌బాల్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 28 ప్రభాతవార్త:** 29వ సబ్ జూనియర్ నేషనల్ ట్రెడిషనల్ నెట్‌బాల్ ఆటలో జడ్చర్ల మైనార్టీ గురుకుల బాలుర పాఠ శాల నుండి 8వ తరగతి చదువుతున్న ఖాజామైనొద్దిన్, మహ్మద్ ఆరిఫ్ తెలంగాణ రాష్ట్ర నెట్‌బాల్ తరపున తృతీయ స్థానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారి (రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్) పాఠశాల ప్రిన్సిపాల్ పారిజాత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజాపాలన పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు

**గద్వాల ప్రతినిధి, డిసెంబరు28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 6 గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు గాను ప్రజల నుండి దరఖాస్తులను జిల్లాలు, మండలాలు, మున్సిపాలిటీ కేంద్రాలలోని వార్డులలో దరఖాస్తులను అధికార యంత్రాంగం స్వీకరించారు. అందులో భాగంగా మొదటిరోజు గురువారం జిల్లా వ్యాప్తంగా 11.109 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మానవపాడు మండలంలో 235, అయిజలో 835, వడ్డేపల్లిలో 555, ఉండవెల్లి మండలంలో 522, రాజోలు 165, ఇటిక్యాల 716, గద్వాలలో 461, మల్దకల్ 601, ధరూర్ 726, కెటిదొడ్డి మండలంలో 703, గట్టు707, గద్వాల మున్సిపాలిటీలో270, అయిజ మున్సిపాలిటీలో 1500, వడ్డేపల్లి మున్సిపాలిటీలో 451 చొప్పున ప్రజల నుండి దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ముమ్మరంగా కొనసాగిన ప్రజాపాలన పథకాల దరఖాస్తులు

● గోపాల్‌దిన్నె గ్రామాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ● 4 గ్రామాల్లో 713 దరఖాస్తులు

**ఇటిక్యాల, డిసెంబరు28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకునేందుకు ప్రజాపాలన కార్యక్రమం మొదటిరోజు గురువారం మండలంలోని కొనసాగిన 4 గ్రామాలలో ముమ్మరంగా కొనసాగింది. ఉమ్మడి ఇటిక్యాల మండలంలో గోపాల్‌దిన్నె, మొగలిరావుల్ చెరువు, బట్లదిన్నె, ఎర్రవల్లి నాలుగు గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని 6 గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు. ప్రజాపాలన దరఖాస్తుల కార్య క్రమాన్ని మండల పరిధిలోని గోపాల్‌దిన్నె గ్రామాన్ని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామం లో కుటుంబాల సంఖ్య సమస్యలపై దరఖాస్తుల గురించి తహసిల్దార్ వెంకటేశ్వర్లును ఆరాతీసి అడిగి తెలుసుకున్నారు. కుటుంబాల సంఖ్య ఆధారంగా పూర్తిస్థాయిలో ప్రజల నుండి గ్యారంటీ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనలో కార్యక్రమాల్లో భాగంగా ప్రజల నుండి ఆరు గ్యారటీ పథకాల కోసం అలాగే కొత్తగా రేషన్ కార్డుల కొరకు భూ సమస్యల కొరకు కూడా ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు చేసుకున్నారు. అంతేకాక గ్రామాలలో గల కుటుంబాల సంఖ్య ఆధారంగా అధికారులు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌దిన్నె గ్రామంలో 172, మొగలిరావల్ చెరువులో 142, ఎర్రవల్లిలో 279, బట్లదిన్నెలో 120, ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమంలో ప్రత్యేక అధికారులుగా తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాఘవ, ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఎంపిఓ భాస్కర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్‌ఐలు భీమ్‌సేన్‌రావు, అలాగే పంచాయతీ కార్యదర్శుల టీం సభ్యులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు



ప్రజాపాలన కార్యక్రమాన్ని తనిఖీ చేసి అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్

## సింగరేణి ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి

**గద్వాల ప్రతినిధి, డిసెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల కార్మిక సంఘం ఎన్నికలు బుధవారం జరగగా ఎన్నికల్లో ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘాన్ని గెలిపించుకున్నారని అందుకు కార్మిక సోదరులకు జిల్లా ఏఐటియుసి అధ్యక్షులు రామాంజనేయులు గురువారం కార్మికులతో కలిసిపార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులలో జరిగిన ఎన్నికల్లో ఏఐటియుసి తరపున కార్మిక సోదరులు కార్మిక నాయకులు గెలుపుకోసం నిరంతరం శ్రమించి ఓట్లేసిన కార్మికులకు ఇచ్చిన కార్మిక సంఘాల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రమ జీవులకు అండగా నిలిచిందని ఎన్నికల్లో కార్మిక సోదరులు నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన వారికి ఆరు గ్యారంటీ పథకాలు అమలు

**మొదటి పేజీ తరువాయి భాగం..** నుండి వచ్చేనెల 6వ తేదీ వరకు ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో 5 గ్యారంటీ పథకాల లబ్ది కోసం ప్రజలు దరఖాస్తులు ఇవ్వచ్చని ఒకవేళ అందుబాటులో లేనివారు ఈ వారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తహసిల్దార్ నరెందర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.